

# సముద్రపు ఒడ్డున ఇసుకగూళ్లు

యస్. దేవసేన

ఇంటిముందున్న పెద్ద వేపచెట్టు ఎక్కి దంత ధావనానికి పుల్ల త్రుంచుకుని క్రిందకు దిగాడు సత్తెయ్య. వేపచెట్టు మొదట్లో వున్న చిన్న అరుగుమీద గొంతు కూర్చుని పుల్లను నోట్లో వేసుకుని నమల సాగాడు! అతని చూపుకి తన యింట్లో జరుగుతున్న కార్యక్రమం గోచరమవుతూంది.

సద్దిగంజి కడుపునిండా జుర్రుకున్న రాముడు పశువుల పాకలోకి వచ్చి గేదెలు, దూడల మెడల్లోని పలుపులు విప్పాడు. కర్రతో వాటిల్ని అదలిస్తూ గుమ్మం దాటుతూ — 'నే పోతుండా నాయనోయ్' అన్నాడు నిక్కరు జేబులోంచి వుడికించిన తాటి తేగల నుంచి ఒకదాన్నందుకుని నోటికి చేరుస్తూ.

'ఏంట్రా యధవా? పొద్దు గుంకక ముందే యింటికి తోలుకొత్తున్నావ్? లొట్ట పొట్టల్తో వత్తుండాయి పసరాలు. బాగా మేపుకురాసే!' అన్నాడు సత్తెయ్య నోట్లోంచి పుల్లతీసి.

రాముడు తలూపుతూ గుమ్మందాటిం తర్వాత కిష్నుడు వాడిని పేరెత్తి పెద్దగా పిలిచి— 'ఒరేయ్! సద్దిగంజి తాగి కంచం కడక్కుండా పోతుండావ్! ఎవడు కడుగుతారోయ్! రా!' అన్నాడు.

రాముడు జారుకున్నాడు. వాడు చెరువు గట్టు దగ్గరకు తోలుకుపోయి పశువుల్ని మేపుకుని సాయంత్రానికి యింటికి వస్తాడు. వాడి చెల్లెలు రత్తమ్మ మధ్యాహ్నం అన్నం తీసుకెళ్తుంది.

'ఏందిరా?' పెద్దకొడుకుని అడిగాడు సత్తెయ్య.

'సూడ్నాయనా! ఆడు యీనాడు కంచం కడగకుండానే యల్తున్నాడు ... ఏదైనాగానీ సందకాడ ఆడొచ్చిందాకా ఆ బొచ్చె అట్టాగే వుంచుతాసూడు' అన్నాడు కిష్నుడు వుక్రోషంతో.

'నీకంటే సిన్నోడులేరా! ఈ రోజేదో పాలుమాలాడు...కడుగులే!'

'నువ్వూరుకో నాయనా! ఆడు పెడి పోతున్నాడు.' అని నీళ్ల బుంగ ఎత్తుకుని ఎదురింటి పెద్ద బావికి పోయి నీళ్లునింపి తీసుకవచ్చి కుడితి తొట్టికి పోసి నింపాడు.

'సిన్నోడింకా లేసినట్టు లేదే! అణ్ణి లేపరా ముందు బళ్లోకి యాళవుతుంది' అన్నాడు సత్తెయ్య.

'రెండుసారు లేపాను. లేవలేదు—నాకు సానా పనుంది నువ్వే లేపు!' అంటూ బుంగ తీసికొని మళ్లీ వెళ్లిపోయాడు కిష్నుడు.

నోట్లో పుల్ల చేతికి తీసుకుని యింట్లోకి వచ్చాడు సత్తెయ్య. భార్య పక్కలో పడుకుని నిద్రిస్తున్న సిన్నోణ్ణి తట్టి తట్టిలేపుతూ— 'లేయ్‌రా! లెయ్! మొద్దు నిద్దర యధవా! బళ్లోకియ్యాళ పోవా? లెయి! పాటాలు రాసుకోవూ! లెయ్యసే! లే!...ఏవే! నువ్వయినా సెప్ప గూడదూ?' అన్నాడు భార్యతో విసుక్కుంటూ.

'ఊఁ!...' అంటూ చిన్నగా మూలిగి— 'పడుకోనియ్యయ్యా! పసోడు! అప్పుడే పిల్ల సన్నాసికి బడెందుకు...వచ్చేయేడు నుంచి పోతాళ్లే.' అంది.

'ఏహె నోర్మూసుకోవే పచ్చి!' అంటూ కోపంతో సిన్నోడి భుజం పట్టుకుని లేపి మంచం క్రింద కూర్చోబెట్టాడు.

కళ్లు నులుపుకుంటున్న వాడితో — 'బళ్లోకి పోవా?' అని అడిగాడు కోపంతో

సత్తెయ్య. అప్పుడె ఆమాటవినడంతోనేకొంచెం వులిక్కిపడ్డాడు సిన్నోడు. నిద్రమత్తు మత్తాలేకుండా పరారయింది. లేచి నిల్చుని దేముడి పటాలదగ్గరకుపోయి జారిపోతున్న నిక్కరును అటూ యిటూ త్రిప్పి పొట్టపైకి లాక్కుని వంగి పలకాబలపం పుస్తకం అందుకుని తలుపుదగ్గర కొచ్చాడు అక్కడైతే వెలుతురు బాగా వుంటుందని రోజూ అక్కడే కూర్చుని వ్రాసుకునేవాడు.

చేతిలోనివి నేలపైపెట్టి వాళ్ల అమ్మ మంచంపై కాళ్లదగ్గరున్న గోనిపట్టను క్రింద వేసుకుని కూర్చుని పుస్తకం తెరిచి పలకమీదకు వంగి పుస్తకంలోని మాటలు వ్రాయడం మొదలుపెట్టాడు. అంతలో వాడికి గత దినం బడిలో పంతులుగారు చెప్పినమాట గుర్తొచ్చి అటూ యిటూ చూసాడు. కానీ సత్తెయ్య వేపచెట్టుదగ్గరే కనుపించడంతో పెద్దగా— 'నాయనో! హా అయ్యోరు యక్కాల పుస్తకం తెచ్చుకోమన్నాడు. అది లేందే బళ్లోకి రానియ్యడంట' అన్నాడు.

'నే తెచ్చియిస్తాలే! మువ్వే శ్న!' అన్నాడు.

సిన్నోడు బుద్ధిమంతుడిలా వ్రాసుకోవడం మొదలుపెట్టాడు. కిష్నుడు అన్నితొట్లలో నీళ్లుపోసి పశువులపాక చూరులో వున్న పొలికట్ట అందుకుని ఆ కొష్టంలోని కసవంతటినీ వూడ్చి ఎరువు దిబ్బలో వేశాడు.

పళ్లుతోముకుంటున్న సత్తెయ్య తన కళ్లను శ్రద్ధగా వ్రాసుకుంటున్న సిన్నోడివైపు తిప్పాడు. అలాగే చూస్తూ చాలా సేపు వుండిపోయాడు.

'సిన్నోడు మొత్తానికి అందరికంటే తెలివిగలోడు. కాకపోతే అంత శర్ధగా కూకోని రాసుకుంటాడా? రావుడుగానీ కిష్నుడుగానీ వట్టి బద్ధకపు మణుసులు. ఎప్పుడైనా అంత తిమితంగా కూకోని రాసుకున్నారా? ఆళ్లిద్దరికీ సరసపతి అబ్బలెదు. ఇద్దరూ దద్దమ్మలే! ఎట్టాగైనా కిట్టపడి సిన్నోణ్ణి పెద్ద సదువులు సదివించాలి' స్వగతంలా అనుకున్నాడు.

కిష్నుడు జలదారవద్దకెళ్లి శుభ్రంగా చేతులు కడుక్కొని యింట్లోకిపోయి బొగ్గు తెచ్చుకుని పరపరమంటూ నమలి పళ్లు తోముకున్నాడు. చెంబుతో నీళ్ల ముంచుకుని నోట్లో పోసుకుని పుక్కిలించి వూశాడు. ముఖం కడుక్కుంటున్నవాడు మెల్లగా తన దృష్టిని తండ్రివైపు పోనిచ్చాడు.

ఏదో ఆలోచిస్తున్న ఆయన పీపుపై కాకి రెట్టవేయడంతో దాన్ని తిట్టూ పైకి చూస్తున్నాడు సత్తెయ్య.

ఇదే సమయమనుకుని కిష్నుడు గూట్లోంచి సబ్బు బిళ్లనుతీసి గబగబా చేతులకు రుద్దుకుని ముఖానికి పట్టించబోయేసరికి సత్తెయ్య కేక విన్పించింది. 'ఎన్నిసార్లురా సెప్పేదీ పెద్దోడా? బళ్లో కెళ్లే సిన్నోడికోసమని సబ్బుబిళ్ల అట్టుకొస్తే అది కొత్తా రుద్దేత్తున్నావే! పొయ్యి కాడవుండే మసి మొహానికి సబ్బు కావాల్సొచ్చిందా?' అంటూ గయ్యిమన్నాడు.

కిష్నుడి హృదయం ద్రవించిపోయింది. తనలో కలిగిన వుబలాటానికి తిట్టుకున్నాడు. గుడ్లలో నీరు కమ్ముకుని వచ్చి దుఃఖం పెల్లుబికింది. చేతులకు పట్టించుకున్న సబ్బు నురుగును అలాగే చూసి ముఖానికి పట్టించుకోకుండానే కడిగి వేశాడు.

ఇదంతా చూసిన సత్తెయ్య మనస్సు చివుక్కుమంది. కిష్నుణ్ణి వెంటనే ఎలా వోదార్చాలో తెలియలేదు. అయినా ఇలా అన్నాడు 'అరే! పట్టించుకుంది కూడా రుద్దుకోకుండా కడిగేశావేం?'

'మసి మొహానికి నాకెందుకులే!' వెక్కిళ్ల మధ్య అనేసి వేగంగా ముఖం కడుక్కుని యింట్లోకి వెళ్లిపోయాడు.

సత్తెయ్య అప్రతిభుడై పోయాడు. చాలా సేపటికి తేరుకొని జలదారుని చేరి,

'ఒరేయ్! నాయనా! ... పెద్దోడా! కిష్నయ్యా! ఈపుమీద కాకి రెట్టేసింది. కొద్దిగా నీళ్లుపోత్తువుగానీ రా!' అంటూ ఆప్యాయంగా పిలిచాడు.

'నేను మజ్జిగ జిలుకుతున్నా' విసురుగా వచ్చింది సమాధానం.

'పెద్దాడికి సేనా కోపం వచ్చిందే!' అనుకుని నవ్వుకున్నాడు సత్తెయ్య.

దాలిపొయ్యి రాజుకుంటుంది. పితికిన పాలుపోసిన కుండ దానిపైవుంది. మజ్జిగ చిలుకుతూ ఆలోచనలో పడ్డాడు కిష్నుడు — 'బళ్లోకెల్లే వాడేనా సబ్బు రుద్దుకునేది? నాది మసిమొహమా? అమ్మకూ నాయనకూ అందరికీ సిన్నోడిమీదే యిట్టేం. ఆడు బళ్లో కెల్తున్నాడనా! అట్టయితే నేనూ యెల్తాను. ఈ వంటపనులు యింటిచాకిరీ యెందుకని సేయాలి? ఇంటి మొత్తంలో నాదే కట్టం. రావుడుగాడు వసరాల పనిదప్ప యింకో పనిసేయడు. రత్తమ్మ ఆడికి కూడు యెత్తకెల్లడం తప్పించి మరేపనీ సేయదు. సిన్నోడు సరేసరి అతిగారాం. ఇవన్నీ నేనెందుకు సేయాలి. రేపట్నించి సదువుకుంటాను.' అనుకున్నాడు.

ఆ క్షణంలో వాడికి తల్లిమీద కోపం వచ్చింది. 'ఎప్పుడూ రోగంతో మంచంలో వుంటూ వంటపనులు తన నెత్తినేసింది. తనకుమాత్రం పెద్ద వైసుందా? అందరి పిల్లోళ్లతో ఆడుకునే పాయం తనది మాత్రం యెందుక్కాదు. ఈ పనులన్నీ అమ్మవల్ల వచ్చాయి,' అనుకున్నాడు కిష్నుడు ఆమెవైపు కోపంగా చూసి.

సత్తెయ్యభార్య రవణమ్మకు వుదయకాలం అనారోగ్యం. పైగా గాస్ట్రిక్ ట్రబుల్ వుంది. ఆకలికాదు. అథవా తినబోతే సహించదు. ఆ తిన్న కొంచెమూ జీర్ణంకాదు. ఒకటే త్రేన్పులూ, కడుపులో నొప్పి, మలబద్ధము అన్నీ వున్నాయి. ఇంగ్లీషు, యునాని, ఆయుర్వేద మందులు అన్నీ వాడి ఆయిపోయాయి. సంపూర్ణంగా ఆమె నయం చేసుకోలేదో వైద్యులు చేయలేదో తెలీదు. ప్రస్తుతం ఆమె ఏమందూ తీసుకోవడం లేదు. పది పదకొండు గంటలకు లేచి ముఖం కడుక్కుని కొద్దిగా అన్నంతిని అటు యిటూ కొంచెంసేపు పచార్లుచేసి పడుకుంటుంది. సాయంత్రం వంటమాత్రం ఎప్పుడైనా చేస్తుంది.

సత్తెయ్య ముఖం కడుక్కుని యింట్లోకి వస్తూ— 'సిన్నోడా! యాళయిల్లా? యికపోయి మొహం కడుక్కోనిరా సద్దిబువ్వ తిందాం!' అన్నాడు.

తలెత్తి సత్తెయ్యనుచూసి సిన్నోడు పలకాబలపం, పుస్తకములను దేవుడిదగ్గర పెట్టి పరుగుతీసాడు వెలుపలికి.

'సద్దికూ డెయ్యమంటావా?' మజ్జిగ చిలుకుతునే అడిగాడు కిష్నుడు.

'అణ్ణే రానీ!' అన్నాడు యిద్దరికీ ఒకేసారి పెట్టే కిష్నుడికి పని తగ్గుతుందనే వుద్దేశ్యంతో సత్తెయ్య.

కానీ కిష్నుడువేరే అర్థంచేసుకున్నాడు—

శిక్షణలో కలిసి తినకపోతే దిగదుడు! ఏంతపని ...పాపం '' కసిగా అనుకున్నాడు.

పీట వేసుకుని కూర్చున్న సత్తెయ్య ఎంతసేపటికీ సిన్నోడు రాకపోయేసరికి విసుక్కుంటూ పెద్దగా పేరెత్తి రెండు సార్లు పిలిచాడు. కానీ జవాబులేదు.

'ఆడేవయ్యాడో మా(డా !' అన్నాడు.

కష్టం వదలివెళ్ళి కొంతసేపటికి తిరిగి వచ్చి— 'ఆడూ, రంగడూ పోలిగాడు గోలీలాడుతుండారు' అన్నాడు కిష్టుడు.

'ఆ పనికిమాలిన యధవలతో యీ యధవ యెందుకు సేరాడు. సిలవక పోయావా ?'

'పిలిసా! రాలా !'

సత్తెయ్య లేచి వెళ్ళాడు. తండ్రిని చూసి నవ్వుతూ ఆడడం మొదలుపెట్టాడు సిన్నోడు. పోలిగాడు మాత్రం పారి పోయాడు సత్తెయ్యను చూడటంతోనే

'బడేలవుతుంటే ఉవ్వాడా ఆటలు . రా !' పిలిచాడు సత్తెయ్య

'ఉండయ్యా ! ఈ ఆట ఆడివత్తాను.'

సత్తెయ్య కొంచెంసేపు చూస్తూ నిల్చున్నాడు కానీ సిన్నోడు యింకా 'ఆడుతుం డంతో పిలచిపిలచి విసిగిపోయి ఆగ్రహంతో ఒకదెబ్బవేసి ఆ గోలీలు తీసుకుని వాడి భుజం పట్టుకుని లాక్కువచ్చాడు.

సిన్నోడు యేడుపు లంకించుకున్నాడు. పైగా బడికి పోనని మొరాయించడంతో తిక్కరేగిన సత్తెయ్య వాణ్ణి చితగ్గొట్టాడు వాడిరోదనం ఆలించి మంచంపై మగతగా నిద్రిస్తున్న రవణమ్మ విసుక్కుంటూలేచి— 'అట్టా పావమోది యింక పెట్టకపోతే ఒక్కసారే పీకపిసికి సంపెయ్యరాదు. బిడ్డ ల్నిట్టా గొడ్డుల్ని బాదినట్టు బాదుకుం టారా ? .. ఇంతకీ ఆడేం సేసాడు ' అని అడిగింది.

'బళ్ళో కెళ్ళడంట.'

'హో యబ్బో మా లావుబడి—యాడికి పోద్ది—లేవు పోడూ ! అంతమాత్రానికే పావగొట్టాలా ?'

'అంతేలే ! ఈ రోజు పాటాలుపోవ్వా ! అయినా సదువు విసయం నీకేం తెలుసే— ఎప్పుడైనా నువ్వు సదివావా ? నీయబ్బ సదివాడా ? నీ తోడబుట్టినోళ్ళు సదివారా? సదువుకున్న యిలువ యీ సెవంలో దేనికీ లేదు తెల్సా ?'

# సముద్రఘోష ద్వారా...

'ఆ ! మీవోళ్ళంతా తెగసదివి కలకటేరు పనులు సేస్తుండార్లే !'

'అయినదానికి కానిదానికి అణ్ణి యిన కేసుకుని రాబాకు ఆడు సెడిపోతాడు '

'ఏమీ సెడిపోడు — నువ్వూరు కోండు. రెండోకళాసు గుంటకు బళ్ళో ఏం పాటా లుంటాయి ? ఈనాడేదో బద్దకేశాడు— పోనిద్దూ ! నువ్వు రారా సిన్నోడా ! నా పక్కలో బజ్జుంటువు.' అంటూ పిలిచింది. సిన్నోడు ఏడుస్తూ రవణమ్మ పక్కలోకి చేరాడు. ఆమెకు తన శరీరముమీది వాతలు చూపాడు.

'అయ్యో ! అయినా యీడేం పశి వనుకున్నావా గొడ్డనుకున్నావా ? అట్టా బాదావ్ ! యెట్టొచ్చాయో యీ వాతలు' అంది భర్తపై కోప్పడుతూ రవణమ్మ.

రెప్ప వేయకుండా అట్లాగే వుండి పోయాడు కిష్టుడు. వాడికి పడిన దెబ్బలు చూసి 'వద్దురా బాబూ సదువు' అను కున్నాడు. ఈసారి సిన్నోడిమీద జాలి గలిగింది.

'ఆ ! తిక్కరేగితే నాకు వళ్ళుతెలియదు —పోతాయిలే వాతలు !' అంటూ వీధిలోకి వెళ్తుంటే కిష్టుడు ఎలుగెత్తి— 'నాయనా! కూడుదిని పోవే !' అనిపిలిచాడు

సత్తెయ్య గొణుక్కుంటూ వెళ్ళి పోయాడు. పెద్దకాపు యింటిదగ్గరికి వచ్చేసరికి వాళ్ళింట్లోంచి స్కూలు కెళ్తున్న పిల్లలు ముచ్చటగా కనుపించారు. ఎవడెటు పోతే తనకేం అనుకున్న సత్తెయ్య మనస్సు ఆక్షణంలో మారిపోయింది. తన ఎదురుగా వస్తున్న ఒక యువకుణ్ణి సరిగా పోల్చలేక తడబడ్డాడు.

'ఏంటీ సత్తెయ్యా!' అట్టా చూస్తున్నావ్ ! నేనే మురళిని. కరణం గారబ్బా యిని !' అన్నాడు

'తమరాబాబూ ! బాగా యెదిగారే ! యేం సదువుతున్నారు?' అడిగాడు.

'చదువై పోయింది. అనంతపురంలో పోలీస్ సబ్‌యిన్‌స్పెక్టర్ ట్రైనింగ్‌కూడా పూర్తయింది. ఇంకా వుద్యోగం రాలేదు' అన్నాడు మురళి

'యిప్పో ! పెద్ద పోలీసు వుద్దోగమే ! తుంతయిందిబాబూ సదువుకు ?'

పయిస్సు వచ్చినపుడు చెపుతాలే ! అంటూ వెళ్ళిపోయాడు మురళి

సత్తెయ్య ఆలోచనలో పడ్డాడు. 'కరణం గోరు యిప్పుడే నేలమీద నిలబడటం లేదు. యింక ఆయనకొడుకు పెద్దపోలీసై పత్తే రొమ్ము యిరుసుకుని తిరుగుతాడు కాబోలు. ఆ ! ఎవరైనా అంతేలే' అని సరిపుచ్చు కున్నాడు.

కొత్తగా నిర్మాణంలో వున్న సమితి భవనం దగ్గరున్న సూపర్‌వైజర్ సత్తెయ్య దృష్టిలో పడ్డాడు మెల్లగా అక్కడకుచేరి కొంచెంసేపు నిల్చున్నాడు. సూపర్‌వైజర్ చాలామంది చేత పనులు చేయిస్తున్నాడు. అసలే దండిమనిషవడంవల్ల సత్తెయ్యకు సూపర్‌వైజర్ భగవంతునిలా తోచాడు. అతనిదర్పం చూసి జీతం ఎంతుం టుందో అని అనుకున్నాడు

పెద్దజీతమే వుంటుంది ! అని సమా ధానం చెప్పుకున్నాడు అతనిస్మృతిలో తన కొడుకు మెదిలాడు. వెనువెంటనే కరణంగా రబ్బాయి, సూపర్‌వైజర్, అప్పుడప్పుడూ ఆ గ్రామంలోకి వచ్చే తహసీల్దారు గుర్తొ చ్చారు. ఆపిమ్మట ముచ్చటగా స్కూలు కెళ్తున్న పెద్దకాపుగారి పిల్లలు మెదిలారు.

బాగా ఆలోచించాడు సత్తెయ్య. తన కొడుకు పెద్దవుద్యోగి కావాలి. అతని మాటంటే చాలామంది హడలిపోవాలి. తన కొడుకు క్రింద చాలామంది పనిచేయాలి తాను కరణంలాగా రొమ్ము విరుచుకుని నడవాలి. తమకులంలోనే గాక గ్రామం మొత్తంలో పేరు ప్రఖ్యాతులు రావాలని ఆశించాడు. వెంటనే వడి వడిగా యిల్లు చేరుకున్నాడు సత్తెయ్య

చేటలోకి రత్తమ్మ చింతచిగురు తగ గొనులోది సేస్తుంది. దానివైపే ఆలాగే చూసిన కిష్టుడు — 'యింకా కొంచెం లేక పోయావా ? పచ్చిమిరపకాయలు చిక్కుతా యేమో తొందరగా తేపో!' అన్నాడు.

'సద్దికూడు తినిపోతా !' అంది

'అయితే గిన్నె కడుక్కొచ్చుకో' కిష్టుడు అన్నాడు.

రమణమ్మ ప్రక్కలో సిన్నోడు లేక పోవడం గమనించి— 'సిన్నోడు యేడీరా ?' అని సత్తెయ్య అడిగాడు.

'నేన్నడిపటాలి పాటుంచిన గోలీలు తీసు

కుని ఎళ్ళిపోయాడు' కిష్నుడు నిజం చెప్పడంతో రమణమ్మ వాడివైపు ఫురుముతూ చూసింది.

'బడంటే శర్ధలేకుండా యిట్టా యగ్గొట్టి తిరుగుతుంటే యిట్టా!' అని వీధిలోకి వెళ్ళిపోయాడు సత్తెయ్య.

సత్తెయ్య తిరిగి వచ్చేటప్పటికి కిష్నుడు పొయ్యిమీద ఎసరు పెట్టాడు. సత్తెయ్య వెంట యేడుస్తున్న సిన్నోడుకూడావున్నాడు. వాడి బుగ్గలన్నీ ఎర్రగా కందిపోయివున్నాయి ఎక్కిళ్ళు పీడడం మద్యమద్య జారిపోతున్న నిక్కరుని పైకి లాక్కుంటున్నాడు. సత్తెయ్య ముక్కుపుటాలు కోపంతో పెద్దవవుతున్నాయి.

పౌరుషం, దీక్ష గాఢంగా ప్రబలిపోయి తనమాట కాదంటున్నాడనీ, తన ఆశ అర్థం చేసుకోలేక పోతున్నాడని, తన కోరికను నిర్వీర్యము చేస్తున్నాడని పసివాడని ఎంచక పైశాచికంగా ప్రవర్తించాడు.

కిష్నుడు తమ్ముణ్ణి కొట్టొద్దని అడ్డపడ్డాడు. రోగిష్టి రవణమ్మ మంచందిగి ప్రాధేయపడింది. సత్తెయ్యమాత్రం ఆ పంతం విడువలేదు. పైగా రెచ్చిపోయాడు —'కుర్రకుంక! యింతసేపు సెప్తుంటే యింకా మొండికెత్తాడా! పెద్దోళ్ళమాట యినకపోతే ఈడేం పెద్దోడౌతాడు. మేవంతా మా పెద్దోళ్ళమాట సిరసావహించ

# సమః ప్రహతోడః న...

లేదా! ఏన్నైనా సరే! ఈణ్ణి బళ్ళోకి తీసికెళ్తాను' అని ఒకచేత్తో వాడి భుజంపట్టుకుని రెండోచేత్తో దేముడిపటాల దగ్గరున్న పలకా పుస్తకం అందుకున్నాడు.

వాకిలివైపే చూస్తున్న సిన్నోడు— 'బలపం కింద పడిపోయింది!' అన్నాడు ఆ కోపంలోకూడా సత్తెయ్యకు నవ్వు వచ్చింది.

ఇక యెటూ తండ్రి తనను విడచిపెట్టడని అర్థం చేసుకున్న సిన్నోడు —'నే యెల్తాలే! నువు రాబాకు' అన్నాడు ఎక్కిళ్ళమధ్య

తనను వెంటబెట్టుకుని బడికి తీసుక వెళ్తే—అందరూ బడివాళ్ళు హేళన చేస్తారని తనకు చినతనంగా వుంటుందని భావించాడు సిన్నోడు.

'నెన్ను నమ్మవెంట్రా! ఎల్తా!' అంటూ లాగాడు.

'మరి యిక్కాల పుస్తకమో!'

'మళ్ళీ తెత్తా పదా' అంటూ లాక్కుపోయాడు సత్తెయ్య.

'పలక మీద పాటం రాయటం మానేసిపోతుంది మా అయ్యోరు కొట్టాడు'' అన్నాడు

పలక వాడి చేతికి యిచ్చాడు. బడి సమీపించేవరకు సిన్నోడు యెటూ సూసి చొక్కాతో ముఖం తుడుచుకున్నాడు తండ్రి

వైపు దీనంగా చూసి— 'నే పోతా నువు పోరే'' అన్నాడు

'అదేం కుదరదు మీ అయ్యోరికి సెప్పి నీకు బయం పెట్టించాలి పదా!' అంటూ పంతులిని సమీపించి కొడుకు భుజం వదిలాడు.

'ఏవిటి విశేషం?' నవ్వుతూ ప్రశ్నించాడు పంతులు.

రెండు చేతులూ జోడించి విషయం మొత్తం చెప్పాడు— 'తవరు బయం పెట్టకపోతే లాబం లేదు. వట్టి మొద్దయి పోతున్నాడు—మావోడి విసయంలో కూత్తంత జాగరత తీసుకోండి! మీ మేలు మరచిపోను. నాకు దోచిన సాయం సేసి పెట్టాను.' అన్నాడు సత్తెయ్య.

పంతులు సిన్నోణ్ణి దగ్గరికి పిలిచేసరికి వాడు ఎక్కిళ్ళు పెట్టూ వస్తున్న యేడుపును దిగమింగుకుంటున్నాడు వాడి ముఖంలోకి చూసి పోయి కూర్చోమని, సత్తెయ్యతో యిలా అన్నాడు — 'సత్తెయ్యా! నీ బిడ్డ కాబట్టి అట్లా కొట్టావ్! నువు కొట్టిందాంట్లో నాలుగో భాగం నే కొట్టుంటే నామీదకు తగువుకు వచ్చేవాడివి అయినా యింతగా కొట్టారా! రేపట్నించి వాణ్ణి మా యింటికి పంపు ప్రయివేటు చెప్తాను ... యిక నువ్వెళ్ళు' అన్నాడు,

సత్తెయ్య యింటి ముఖంపట్టి అలోచించసాగాడు. యేవిటి పంతులుగారూ నన్ను అర్థం చేసుకోలేక పోయారు. యిదంతా వాడి బాగుకోసమే కదా'' అని అనుకున్నాడు. మొదానికి తన జన్మలో ఎప్పుడూ యింతగా కొట్టి ఎరుగడు. ఇకమీద అట్లా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నాడు.

'ఛ! అయినా అట్లా గొట్టాల్నేంటి!' అని అనుకోగానే మనస్సు తేలికపడింది. తేలికైన మనస్సుతో యింటికి వచ్చాడు. రవణమ్మ గొణుగుతూ వుంది— 'మాదారి సమస్య నా ఓప్ప పేణాలు తీసిందమ్మా!' అంటూంది.

'కూడెయ్యనా?' కిష్నుడు అడిగాడు.

జవాబు చెప్పలేదు సత్తెయ్య. కొంచెం సేపు ఊరుకొని తిరిగి — 'ఒరేయ్ సిన్నోడా! టిపిను శుబ్బంగాతోమి నిండా పెరుగన్నం పెట్టి యియ్యరా! పంతులుగారింటో యిచ్చి వస్తా' అన్నాడు.

వాడు పెరుగు సిద్ధం చేసేలోపల మునగకాయలు ఏరేడు సత్తెయ్య. టిఫిన్ తీసు



కుని వడివడిగా పంతులుగారింట్లో యిచ్చేసి తనపేరు చెప్పి కోమటి అంగట్లో ఎక్కములు పుస్తకం దాంతోపాటు వో. పదిపేసుపైన లకు సెనగపప్పూ బెల్లం తీసికొని బడికి వచ్చాడు. మళ్లీ. పంతులుగారికి నమస్కారం చేసి పెరుగు మునగకాయలు వాళ్లింట్లో యిచ్చినట్లు చెప్పి సిన్నోడి చేతికి ఎక్కముల పుస్తకంయిచ్చి తృప్తిగా యిల్లు చేరుకున్నాడు సత్తెయ్య.

*    *    *

కాలచక్రభ్రమణంతో వ్యక్తుల్లోనూ, వారి రూపాల్లోనూ, మనస్తత్వాల్లోనూ, పరిసరాల్లోనూ పరిణామం జనిస్తుంది. పిన్నలు పెద్దలై పెండ్లిండ్లు చేసుకుంటే పెద్దలు వృద్ధులై అయిందానికీ కానిదానికీ క్రుద్ధులవుతుంటారు.

'బుగ్గలు బాగా సొట్టబడిపోయాయి!' అన్నాడు వేపచెట్టుక్రింద సత్తెయ్యకు క్షురకర్మ చేస్తున్న మంగలి.

'తొందరగా కానిసే! పనికిమాలిన యువ్వారం సాలించి!' అన్నాడు సత్తెయ్య చేతిలోని అద్దంలో తన ముఖం పరిశీలనగా చూసుకుంటూ.

తెల్లవెంట్రుకలన్నీ తెగి పంచెమీద పడిపోతున్నాయి. గడ్డం గీయడం పూర్తయిన తర్వాత చంకలెత్తాడు సత్తెయ్య. మంగలి తనపని పూర్తిచేసి చేతులు చాపాడు. సత్తెయ్య యిచ్చిన డబ్బులతో తృప్తిపడి సాగిపోయాడు.

లేచి నిల్చుని వళ్లూ, పంచె అంతా విదిలిస్తూ— 'రుక్మిణి! రుక్మిణ్మో!! ఉన్నీళ్లు తోడమ్మా!' అంటూ జాగ్రత్తగా అలదారు చేరాడు.

'వత్తున్నా! మావా!' అంది లోనుంచి.

'ఎంతసేపమ్మా!' విసుక్కున్నాడు సత్తెయ్య.

'తెత్తున్నా!' అంది కోడలు.

సత్తెయ్య భార్య కాలంచేసి పదేళ్లు అయింది. రత్తమ్మకు పెండ్లిచేసి అత్తగారింటికి పంపినేశాడు. కిష్నుడుకు రాముడుకు పెండ్లి చేసాడు. ఇక మిగిలింది సిన్నోడు. ఇప్పుడు సిన్నోడి పేరు చిన్నారావు. పట్నంలో పెద్ద చదువులు చదువుతున్నాడు. రాముడు—వాడి భార్యా తగువు పెట్టుకుని ఆస్తి పంచుకుని వేరే వుంటున్నారు. కిష్నుడు మాత్రం తండ్రిని కనిపెట్టుకుని తమ్ముడి చదువుకు సాయపడుతున్నాడు.


తల్లినుండి పిల్లకు పారంపర్యా వుడ్‌వార్డ్స్ వార్తి వాడుకగా వస్తోంది

మీ శిశువును

వుడ్‌వార్డ్స్

గ్రైప్ వాటర్‌తో

ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

తరతరాలనుంచి తెలివైన తల్లులు తమ శిశువులకు వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్‌ను వాడియున్నారు. వుడ్‌వార్డ్స్' కడుపులో పట్టు నొప్పి, పైత్యం, వాయువు మరియు పళ్లు వచ్చునప్పటి జబ్బులు, ఈ బాధల నుండి తక్షణ విముక్తి కలిగిస్తుంది.




సురక్షితంగా వుండండి.
నిబ్బరంగా వుండండి.
సర్వదా ఒక సీసాను దగ్గిరుంచుకోండి.

వుడ్‌వార్డ్స్' గ్రైప్ వాటర్
తెలివైన తల్లులు
వంద ఏళ్లకు మించి
వాడుచున్నారు.

AT. 30 Tl.

ఆసలు రాముడు ఎందుకు పేర్లె పొయ్యాఉంటే చిన్నారావు చదువే అందుకు ముఖ్య కారణం— 'ఆస్తంతా అమ్మి వాడి చదువుకు తగలేస్తుంటే మాకేం మిగుల్తుంది. వాడు చదివి ఎవడ్ని వుద్ధరిస్తాడు. మాకు పెడ్తాడని, మమ్మల్ని చూస్తాడని నమ్మకం ఏవిటి? రేపు మాకు అడుక్కుతినేందుకు జోలె కూడా యివ్వడు' అని ఆస్తి వంపకం పెట్టమన్నాడు.

ససేమిరా అన్న సత్తెయ్యమీదకు తిరగబడ్డాడు. ఇంకా చెప్పాలంటే కొట్టబోయాడు కూడా. కిష్నుడు ఆలోచించి ఏ నిర్ణయానికి రాక భార్య ముఖంలోకి చూశాడు.

'మనోడు సదివి పెద్ద వుద్యోగంలో వుంటే మనకెంత గౌరవం. సదువుకున్నోడు తన్ను సదివించినోళ్లకు ఎట్టా మరిసిపోతాడు. అంతమాత్తరం గ్యానం వుండదూ. పోనీలే. రావుడి భాగం పంచెయ్యండి. మనం సదివిస్తాం. మరిది మనల్ని కనిపెట్టే వుంటాడులే!' అంది రుక్మిణమ్మ.

రాముడు తన భాగం తీసుకుని తన అత్తగారు తనకిచ్చిన కట్నపు సొమ్ముకూడా యిచ్చేయమన్నాడు.

'అదేదుంది? సిన్నోడి సదువుకు అయిపోయిందిగా!' సత్తెయ్యన్నాడు.

'ఎవడు కర్చు పెట్టమన్నాడు! మా అందరి నోళ్లలో దుమ్ముకొట్టి సిన్నోడికి పెట్టావ్! ఆడూ నీ నోట్లో దుమ్ముకొడ్తాడు. అయినా నీకింత పచ్చపాతం వుండకూడదు. సిన్నప్పుడు పయివేటు సెప్పే అయ్యోర్లకు పాడంతా తోడిపెట్టావ్. మంచిగుడ్డలూ, సబ్బూ, మంచితిండీ ఆడికే సూశావు. ఏం? మేం మాత్రం నీకు పుట్టలేదా?' అడిగాడు రాముడు'

'అందరూ దరిజాగా వుండాలంటే యేడ యీలవుద్దిరా! సదుక్కున్నోడు ఆడూ మీలా వసరాలకాడికి పొయ్యేలా బళ్లోకిపోతే అందరూ నవ్వరూ! ఆడు దరిజాగా వుంటే మనకుమాత్తరం గౌరవంగాదు!'

'ఈ రోజుల్లో ఎవరిగౌరవం వాళ్లదే!' అన్నాడు రాముడు.

ఒకసారి చిన్నారావు అర్జంటుగా మూడు వందలు పంపమంటే సత్తెయ్య గత్యంతరం లేక రాముడిని కలుసుకున్నాడు! పెళ్ళానికి తెలియకుండా వాడు కోడెదూడను అమ్మిన

# సముద్రపుటొడ్డున...

డబ్బు యిచ్చి పంపాడు

'ఎవడికి మాత్తరం శర్ధలేకుండా యేడికిపోద్ది! రావుడుగాడు కొంచెం దుడుకు మణిసి. అంతే!' అనుకున్నాడు సత్తెయ్య

చిన్నారావుకి యింకో సంవత్సరంలో చదువు అయిపోతుందనగా సత్తెయ్య డబ్బుకి కటకట పడాల్సి వచ్చింది. బాగా ఆలోచించి కిష్నుడితో సంప్రదించకుండానే కిష్నుడికి మిగిలివున్న మాగాణి భూమిని అమ్మివేశాడు. అది అప్పుడు ఆయనపేరులోనే వుంది.

తను కాదంటాననే దురభిప్రాయంతో తనకు చెప్పకుండా మాగాణి అమ్మివేసినందుకి కిష్నుడు బాధపడ్డాడు. రుక్మిణమ్మకూ ఏదో బాధగావుంది. తమకు వట్టి విస్తరి —మంచినీళ్లు మిగుల్తాయేమోనని సంశయు పడింది కానీ అడ్డుపడలేదు.

మాగాణి అమ్మివేసింది మొదలు కిష్నుడు మెట్టసేద్యానికి పూనుకున్నాడు జొన్నలూ, రాగులు పండిస్తున్నాడు. ఏ సరిగ్గా పండక తిండిగింజలకు కటకట లాడాల్సిన రోజులు వచ్చాయి అడపాదడపా కూలికి వెళ్లడం కూడా మొదలుపెట్టాడు.

సత్తెయ్య, కిష్నుడు, వాడిభార్య అందరి చూపూ చిన్నారావుమీదే వుంది. వారి ఆశలన్నీ అతనిమీద.

పరీక్షలు సమీపించాయిని డబ్బు అవసరం అని చిన్నారావు వుత్తరం వ్రాయడంతోనే అందరూ ఆలోచనలో పడ్డారు ఈసారి రాముడు సహాయం చెయ్యనని ఖండితంగా చెప్పివేశాడు.

కిష్నుడు సేద్యానికి మిగిలిన ఎద్దులను రెంటిని అమ్మివేసే సమయానికి డబ్బు పంపించాడు. సత్తెయ్య కిష్నుడి త్యాగానికి మురిసిపోయి శ్లాఘించాడు.

చాలాకాలానికిగా రుక్మిణమ్మ నీళ్ళు పోసుకుంది. మగపిల్లాడు పుడ్తాడని మనఃపూర్వకంగా ఆశీర్వదించాడు సత్తెయ్య ఆ దంపతులు మురిసిపోయారు.

పరీక్షలు బాగా వ్రాసానని పుద్యోగానికి అప్లికేషన్ పెట్టానని త్వరలో వస్తున్నానని వుత్తరం వ్రాశాడు చిన్నారావు. అందరి ముఖాలు వికసించాయి.

తమ శ్రమ ఫలించే రోజూ, తాము హాయిగా వుండే రోజులు దగ్గరకొచ్చాయిని మోజు పడ్డారు ఆ యింట్లో వారందరూ

రుక్మిణమ్మ వేడినీళ్లు తెచ్చిపెట్టింది. సత్తెయ్యకు వీపు రుద్దుతూ— 'మావా పక్కటెముకలు బయట పడ్డాయ్! ఎనిక్కి పోయావ్!' అంది.

'సిన్నోణ్ణి రానీ! మళ్లా లావెక్కుతా! బోలెడు తిండి!' అన్నాడు సత్తెయ్య.

ఇంటి ముందు కారు హారన్ వినిపించడంతో అదేవిటో చూద్దామని రుక్మిణమ్మ సత్తెయ్య దగ్గర్నించి యివతలకి వచ్చింది. వసారాలో రాటినారతో త్రాళ్లు నేస్తున్న కిష్నుడు తలెత్తి చూశాడు.

టిప్‌టాప్‌గా టాక్సీలోంచి దిగి వచ్చాడు చిన్నారావు. రావడంతోనే అన్న ముఖంలోకి చూసి — 'నాన్న ఏడీ?' అన్నాడు.

'తానం సేస్తున్నాడయ్యా!' సంబరంగా జవాబిచ్చాడు వాడును గొంతు విని. రుక్మిణమ్మ మ్రాన్పడి పోయింది. కళ్లకెదురుగా తను, తన భర్త కనుపిస్తుంటే కన్నీసం చిరునవ్వుతోనైనా పలకరించకుండా వుండడంతో ఆమె మనస్సు సంశయానికి లోనైంది.

'బాగుండావంట్రా!' కిష్నుడు ఆప్యాయంగా అడిగాడు.

'బాగున్నా లన్నా'' పొడిపొడిగా మాట్లాడాడు

సత్తెయ్య పంచె కట్టుకుని వస్తూ యింటిముందు ఆగివున్న టాక్సీని చూసి— 'బస్సులో రాలా!' అన్నాడు కొడుకుని యింత లేసి కళ్లతో చూస్తూ.

'ఉద్యోగం వచ్చేసింది. అందుకే అద్దెకారులో వచ్చాను'

'సానా డబ్బులయిళ్లా!' కిష్నుడన్నాడు.

'అయితే అయిందిలె!' కసురుకున్నాడు సత్తెయ్య.

కిష్నుడితోపాటు రుక్మిణమ్మ మునలాయన వైఖరికి ఆశ్చర్యపోయింది. 'చిన్నకొడుకుని చూడ్డంతోనే తామంతగా చేదయిపోయామా!' అనుకున్నారు

'ఇంకా వుందేం?' టాక్సీని చూపుతూ అడిగాడు సత్తెయ్య.

'నువ్వు రా తొందరగా!' 'వెళ్లాలి!'

'యాడికి?'

'పెళ్లి చూపులకు?'

'యబ్బో! నువ్వే మాటాడుకున్నావా? యిసిత్రంగా వుందే— మా రోజుల్లో మా

పెద్దోడా! తమాషాగా వుర్నా! రోజులు మారాయి.' అన్నాడు.

చిరునవ్వుతో తలూపి సమాధానం యిచ్చాడు కిష్నుడు. అంతకంటే యేమనాలో తెలియలేదు

'కానీండిరా! మీరూ సిద్ధం కాండి! పోదాం!' కిష్నుణ్ని రుక్కిణమ్మనూ చూసి అన్నాడు సత్తెయ్య.

ముసలాడు అయినా రమ్మన్నాడు. మంచి వాడే అనుకుంది రుక్కిణమ్మ.

'వాళ్లెందుకులే... యింటిదగ్గ రెవరుంటారు?' చిన్నారావు తండ్రిమాటకు అడ్డు వచ్చాడు.

'నిజవే! ఆ విసయమే మరిసిపోయినా! పదా!' అంటూ లోనికివచ్చి మంచిగుడ్డలు వేసికొని వెళ్లిపోయాడు సత్తెయ్య చిన్నారావుతో.

కిష్నుడూ రుక్మిణమ్మా నిట్టూర్చారు. తాము సముద్రపు ఒడ్డున ఇసుకగూళ్ళు నిర్మించుకున్నామని — ఆ గూళ్ళు తరంగ ప్రభావానికి రూపభ్రంశం చెందాయని పీడకల గన్నట్టుగా అనుభూతి చెందారు.

యాంత్రికంగా కిష్నుడూ రుక్కిణమ్మా వధూవరులపై అక్షింతలు చల్లారు. ఆ పెండ్లికి రాముడూ వాడిపెళ్లాము రాలేదు. సరియైన ఆహ్వానంలేదని, తనతో సంప్రదించాలనే కనీసపు మర్యాదను విస్మరించారనీ రాముడు ఆ ఛాయలకే రాలేదు.

ఎవరు వచ్చినా రాకున్నా వివాహపు తంతు ఆగదు గదా! వధూవరులు ముఖ్యంగా వుంటే చాలు. సత్తెయ్య రెండురోజులాగి వస్తానన్నాడు. కిష్నుడూ రుక్కిణమ్మా తమ గ్రామానికి వచ్చేశారు. చిన్నారావు యిప్పుడు డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ అయ్యాడు—పైగా అదేజిల్లాకు రావడంతో సత్తెయ్య మురిసిపోయాడు.

తాను నీరుపోసి పెంచిన వృక్షముయొక్క ఫలాల్ని ఆరగించాలనే సహజ కుతూహలం అందరికీ వుంటుంది ఆశలన్నీ నింపుకొని ఎదురుచూసిన తరుణం ఆసన్నమయ్యే టప్పటికి సత్తెయ్య పరవశించి పోయాడు. చిన్న కొడుకు చిన్నారావు అత్తగారింట్లోనే మకాం వేశాడు

కాలం దొర్లిపోయింది ఆరునెలలు వెనక బడ్డాయి. చిన్నారావు దగ్గరనుంచి కిష్నుడికి ప్రత్యుత్తరం రాలేదు. తండ్రి క్షేమ సమాచారములు తెలియక కిష్నుడు అన్నీ

'పెళ్లయ్యి ఆరునెలలయింది. ఆకొడుక్కి ఎటూ బుద్ధిలేకపోతే పోయింది. ఈ ముసలాయనకైనా తెలియక పోయిందా! మనం యింత యిబ్బంది పడుతున్నాం. ఏమైనా డబ్బు పంపగూడదూ. అన్నీ అమ్మి పది పెంచిందానికి బాగా బుద్ధి సెప్పాడు ... మీ తమ్ముడు రావయ్యే ముందుగా జాగరత పడ్డాడు...' నిట్టూర్చింది రుక్మిణమ్మ.

'కిష్టయ్య వుండాడా?' ఒకరైతు అడిగాడు ఆ యింటి గుమ్మంముందు నిలిచి. కిష్నుడు అతణ్ణి సమీపించి—'ఏటి?విసయం?' అడిగాడు.

'మీ అయ్య బస్టాండుకాడ కూకోని వుండాడు. యేడుత్తున్నాడోస్! యింటికి రమ్మంటే రాలా. యేందో యిసయం యెర్క కనుక్కోనిరా!' అంటూ వెళ్లిపోయాడు.

'ఏవే రుక్కిణీ! పైగుడ్డ యిట్టే! మా నాయనొచ్చిండా డంట!' అడిగి తీసుకుని ఆత్రుతగా బయల్దేరాడు.

అర్థంగాక రుక్మిణమ్మకూడా అతని వెనకే బయల్దేరింది. బస్టాండులో వో వేపచెట్టుక్రింద కూర్చోని పైగుడ్డతో కళ్లద్దుకుంటున్న సత్తెయ్యనుచూసి దంపతులిద్దరూ ఆశ్చర్య పోయారు,

సత్తెయ్య చాలా బలహీనంగా వున్నాడు. పైగా పక్కన కర్రకూడావుంది. దానిమీదావో చేయి వుంది.

'పిన్నోణ్ణి రానీ! మల్లా లావెక్కుతా! మనకు బోలెడు తిండి!' అని అనాడు సత్తెయ్య అన్నమాట గుర్తొచ్చింది, రుక్కిణమ్మకు. అందరికీ ఎటూ చిన్నారావు సంపాదనను అనుభవించే అవకాశం లేకపోయింది. కనీసం ఆ ముసలాడికైనా లేకపోయెరదా?' అని ముక్కుపై వ్రేలేసుకుంది రుక్కిణమ్మ


'వేరా న్నాయానా! మీకు పాపా అన్నాయం సేశాను ... యిక్కడే బస్టాండులో అడుక్కోని బతకతా! మిగిలితే నీకే అప్పజెప్పుతా.' సత్తెయ్య మొరాయించాడు కిష్నుడు పిలిచినా రానని మొండికేస్తూ.

'నువ్వు అడుక్కోవాల్సిన కర్మేంటి? నేను లేనూ! రా నాయనా యింటికి పోదాం! రా!... నువ్వూ పిలువే!' అంటూ మౌనంగా వున్న భార్యను కసురుకున్నాడు.

'రా మావా! అసయింగా యిక్కడెందుకూ! అందరూ సూత్తున్నారు... రా యింటికి పోదాం!' అని ఆ దంపతులిద్దరూ చెరో చేయిపట్టుకుని యింటికి చేర్చారు

అసలు విషయం అవతల బయట పడింది. చిన్నారావు మామగారు రిటైర్డ్ కలక్టరు. 'అల్లుణ్ణే యిల్లరికం తెచ్చుకున్నాముగానీ, అల్లుడి తండ్రియైన సత్తెయ్యను గాదు. గనుక పంపివేయమని ఒకటే నసుగుడంట. భార్యా వ్యామోహంతో చిక్కుకున్న చిన్నారావు అడకత్తెరలోని పోకచెక్కయ్యాడు ఎంతకూ చిన్నారావు చెప్పకపోవడంతో అతని మామగారే చెప్ప సాగాడట. అది విని సహించలేని సత్తెయ్య కొడుకుని అసలు విషయం అడిగాడట— అసలు యిల్లరికవ్వ పెండ్లికి ఎందుకు వప్పుకున్నావు అని. వేరే యింటికి వెళ్దాం అని తండ్రి పెత్తనం చలాయించబోయేసరికి ఎదురుదెబ్బ తగిలిందిట.

కేవలం ఈ విషయంలోనేగాక కిష్నుడికి ప్రతినెల కొంత డబ్బు పంపమని చిన్నారావుకి చెప్పాడంట. తమ్ముణ్ణే గురించి



# మధురనామం — స్వాంబు.



బొమ్మలు/ఎస్.వెంకటరమణయ్య. ధర్మపథం

భగవన్నామములలో 'రామ, కృష్ణ' నామములే చాలా ప్రసిద్ధమైనవి. వీటినే సర్వత్రా అందరూ—సామూహికంగా గాని, ప్రత్యేకంగా గాని స్మరించే శ్లోకాల్లో

'హరే రామ హరే రామ
రామ రామ హరే హరే,
హరే కృష్ణ హరే కృష్ణ
కృష్ణ కృష్ణ హరే హరే.'

అనేదే చాలా ప్రసిద్ధమైనది. దీనిలో ఉన్నవి 'రామ, కృష్ణ' నామాలే! వీటిలో రామ నామం తరింపజేసేది. అందువల్లనే శ్రీరామునికి తారకనాముడనే ప్రసిద్ధి వచ్చింది.

ఇక కృష్ణనామమో! ఎంతో మధురమైనది. నామోచ్చారణలోనే ఆ మాధుర్యం వ్యక్తమవుతుంది. మధురమైన సంస్కృత గేయ కావ్యాలు గీతగోవిందం, కృష్ణలీలా తరంగిణి, నారాయణతీర్థులవారి తరంగాలు కృష్ణపరంగానే ఉంటున్నాయి.

పేరు పడిన మహా విద్వాంసుడూ, మహా కవీ అయిన జగన్నాథ పండితరాయలు కృష్ణనామ మాధుర్యాన్ని గురించి ఇలా వర్ణించాడు.

'మృద్వీకా రసితా సితా సమసితా
స్ఫీతం నిపీతం పయః
స్వర్యాతేన సుధాప్యధాయి కతిధా
రంభాధరః ఖండితః,
తత్త్వం బ్రూహి మదీయ జీవ భవతా
భూయో భవే భ్రామ్యతా
కృష్ణేత్యక్షరయోరయం మధురిమో
ద్గారః క్వచిల్లక్షితః?'

అనేక సార్లు ద్రాక్షా, స్వర్గ సుఖాలను కూడా అనుభవించి, తిరిగి భూలోకానికి వచ్చిన జీవాన్ని గూర్చి దానితో కూడి ఉన్న జీవి అంటున్న మాటలివి—

'ఓ నా జీవుడా! నీవు మధురంగా ఉన్న ద్రాక్షపళ్ళు తిన్నావు. కండచక్కెర తిన్నావు. మధుక్షీరాన్ని సమృద్ధిగా పానం చేశావు. స్వర్గానికి వెళ్ళినప్పుడు అక్కడ అమృతాన్ని తాగావు. రంభయొక్క అధరామృతాన్ని గ్రోలినావు. ఇన్ని మధురపదార్థాలను అనుభవించావు కదా! నిజం చెప్పు. నీవు మళ్ళీ భూలోకానికి వచ్చి 'కృష్ణ' అనే రెండు అక్షరాలు ఉచ్చరించడంవల్ల కలిగిన మాధుర్యం మరెక్కడనయినా, దేనిలోనయినా ఉన్నదేమో చెప్పు' అని దీని అభిప్రాయం!

కృష్ణ నామోచ్చారణ ఎంత మధురమైనదో. కృష్ణునికి చేసే నమస్కారం అంత విశిష్టఫలప్రదమైనది.

'ఏకోఽపి కృష్ణస్య కృతః ప్రణామః
దశాశ్వమేధావభృథేన తుల్యః,
దశాశ్వమేధీ పునరేతి జన్మ
కృష్ణ ప్రణామీ న పునర్భవాయ.'

'శ్రీకృష్ణునికి చేసిన ఒక్క నమస్కారం నూరు అశ్వమేధ యాగాలు చేసి ముగింపు సూచకంగా అవభృథ స్నానం చెయ్యడంతో సమానం. నూరు అశ్వమేధ యాగాలు చేసి ఉత్తమ లోకాలకు వెళ్ళినా తిరిగి మరోజన్మ ఎత్తవలసిందే! కృష్ణునికి నమస్కారంచేస్తే మాత్రం తిరిగి జన్మ అనేది మాత్రం ఉండదు. అని ఈ శ్లోకం అభిప్రాయం.

## సముద్రపు ఒడ్డున...

కిష్టుడుచేసిన త్యాగం వర్ణించి యిబ్బందుల్లో వున్నవాళ్లను ఆదుకోమని ప్రాధేయపడ్డాడట సత్తెయ్య.

నీకే పెట్టేది దండగగావుంటే యింకా ఎవరికో పంపమని సిఫారస్ చేస్తున్నావా అని వియ్యంకుడు అడగడంతో సత్తెయ్య రెచ్చిపోయి నానా దుర్భాష లాడాడట. తన కొడుకుని మోసంచేసి, మందో మాకో పెట్టి వశం చేసుకుని కీలుబొమ్మలా ఆడిస్తున్నారనీ, కష్టపడి పెంచి, చదివించిందానికి వీడి సంపాదనను అనుభవించే హక్కు తమకే వుందని, తన కొడుకు సంపాదనను తెరగా కుక్కల్లా తింటున్నారని ఆవేశం ఆపుకోలేక అడిగేయడంతో వియ్యంకుడు సత్తెయ్యను మెడబెట్టి నెట్టివేసాడంట. తనకంత అవమానం జరుగుతున్నా చూస్తూ వున్న చిన్నారావుని చూసి నిశ్చేష్టుడైపోయి ఆశాభవనాలు నిలువునా కూలిపోగా సత్తెయ్య 'ఛీ!' అని వచ్చాడట. చిన్నారావ్ బస్టాండ్ కొచ్చి ఏమీ మాట్లాడలేకపోయి జేబులోంచి కొంత డబ్బును సత్తెయ్య కివ్వబోతే 'ధూ!' అని ముఖానవూసి వచ్చేశాడంట సత్తెయ్య.

'ఒరేయ్ పెద్దోడా! నా బాస, అదే నా మాటలు బాగలేదని పల్లెటూరి బుడంకాయనని కోడలు పిల్ల వూరకే యెగతాళి పట్టిత్తుంటే ఈ యధవ నోరుమూసుకొని వున్నాడు. నా మాటలవల్ల ఆడి పరువు బోతుందంట ... నీకు చేసిన అన్యాయానికి భగమంతుడు నాకు బాగా చాస్తి సేసాడు.' అని భోరున విలపించాడు సత్తెయ్య.

'ఊరుకో నాయనా! ఆడు యిట్టవుతాడని మనమేం కలగన్నావా? యేదో యధవ వుద్ధరిత్తాడనుకున్నాం... పోన్లే! నా దగ్గరే వుండు...యిసారించకు' అన్నాడు తండ్రితో కిష్టుడు.

'ఏనే! మా నాయన్ను యేమి అనకు. ముసిలిపాణం... దిగులుతో యిప్పటికే సితికిపోయింది... మనవేం సెడిపోములే? యేం?' అన్నాడు చాటుగా భార్యని పిలిచి.

'అట్టాగే లేయ్యా! నేనెందుకంటాను. ముసిలోడు పాపం దిగులుబడ్డాడు!' అని రుక్మిణమ్మ జాలిగా చూసింది సత్తెయ్యను.